ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 95 | శనివారం 5-04-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## స్థానిక ఎన్నికలు జూలైలో..!?

**తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపాలిటీలకు..**

**తర్వాత గ్రామ పంచాయతీల్లో**

**బీసీలకు 42% రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లే యోచన**

హైదరాబాద్, ఏప్రిల్ 4: స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలోనే మోక్షం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపాలిటీలకు కొన్ని రోజుల వ్యవధిలోనే ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. జూలైలో ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల ఏర్పాట్లపైనా చర్చిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపాలిటీలకు ఎన్నికలకు నిర్వహించి, ఆ తర్వాత పంచాయతీల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. ఇదే అంశంపై సంబం?ధిత అధికారులతో చర్చిస్తోంది. అధికారులు మాత్రం ముందు సర్పంచ్ ఎన్నికలే నిర్వహించాలని సూచించినట్లు తెలిసింది. గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి ఇప్పటికే ఏడాదికి పైగా అయ్యిందని, కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం ని?ధులు కూడా రూ.1,500 కోట్లకు పైగా నిలిచిపోయాయనే వివరాలను సర్కారు దృష్టికి తీసుకెళ్లారు.




మొదట సర్పంచ్ ఎన్నికలను నిర్వహించి, ఆయా పాలకవర్గాల వివరాలను కేంద్రానికి నివేదిస్తే.. నిలిచిపోయిన నిధులు వచ్చేందుకు అవకాశం ఉంటుందని వివరించినట్లు తెలిసింది. అయితే మొదట ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించినా, తర్వాత కొద్ది రోజుల్లోనే సర్పంచ్ ఎన్నికలు ఉంటాయని ప్రభుత్వం పేర్కొన్నట్లు సమాచారం. ఈ విషయంపై త్వరలోనే స్పష్టత రానుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. జూలైలో స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు అడుగులు ముందుకు పడుతున్నట్లు పేర్కొన్నాయి. ప్రస్తుతం పంచాయతీలు, మునిసిపాలిటీలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న సంగతి తెలిసిందే.

## తెలంగాణలో మెరుగైన విద్యావ్యవస్థ

**రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి**

**క్షేత్రస్థాయి పరిశీలనతో పాలసీ రూపొందించి**

**మేధావులు, అధికారులు, ఎన్జీవోలత సమీక్ష**

**కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ సమీక్ష**

**హైదరాబాద్,ఏప్రిల్ 4:** తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యావ్యవస్థ రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సమగ్ర విధాన పత్రం రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమని సీఎం తెలిపారు. మనకు ఉన్న వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని,అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం హితవు పలికారు.ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాలు.. తీసుకురావల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ప్రాథమిక విద్య స్థాయిలో ఎలాంటి సంస్కరణలు అవసరమన్న అంశంపై చర్చించారు. జీవన ప్రమాణాలు పెంచే విధంగా విద్యావిధానం ఉండాలని అధికారులకు సూచించారు. భాషతోపాటు-, విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరిగేలా ఈ పాలసీ ఉండాలన్నారు. ఉత్తమ విద్యా వ్యవస్థ కోసం ఎంత ఖర్చయినా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడబోదన్నారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా



విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనా ధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కేశవరావు, శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు, చారకొండ వెంకటేష్, కె.జ్యోత్స్న శివారెడ్డి, పలు ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ పలు కీలక సూచనలు చేశారు. విద్యా వ్యవస్థలో 1960 నుంచి చోటు- చేసుకున్న మార్పులు ఏవిధంగా నష్టం కలిగించాయో వివరించారు. బోధన ప్రమాణాలు ఏవిధంగా ఉండాలన్న దానిపై పలు సూచనలు చేశారు. ఆయనతోపాటు- సీనియర్ నేత కె.కేశవరావు కూడా కొన్ని సూచలను చేశారు. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ



ఆచరణయోగ్యమైన పాలసీని తయారు చేయాలని సీఎం విద్యాశాఖను ఆదేశించారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేతలతో కేసీఆర్ భేటీ

**రజతోత్సవ సభ ఏర్పాట్లు.. కార్యక్రమాలపై దిశానిర్దేశం**



**హైదరాబాద్, ఏప్రిల4:**
హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల నేతలతో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం అయ్యారు. ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ నేతలతో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ రజతోత్సవ కార్యక్రమాలపై బీఆర్ఎస్ నేతలతో చర్చించారు. వరంగల్‌లో ఏర్పాటు చేయబోయే మహాసభకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్యకర్తలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయట్లేదని..హామీలు అమలు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలకు కేసీఆర్ చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ వైఫల్యాలని ఎప్పటికప్పుడూ ఎంగడుతూ..ప్రజలకు అండగా ఉండాలని బీఆర్ఎస్ నేతలకు అధినేత కేసీఆర్ తెలిపినట్టు సమాచారం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వ్యవహారంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ నేతలు అధినేత కేసీఆర్‌కు దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. ఎమ్మెల్యేల అనర్హత అంశంపై కూడా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చించినట్టు తెలుస్తోంది.

## తమిళనాట బిజెపిలో అనూహ్యపరిణామం

**పార్టీ అధ్యక్షపదవికి రాజీనామా చేసిన అన్నామలై**

**చెన్నై,ఏప్రిల్ 4** తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై తన పదవికి రాజీనామా చేశారు. త్వరలో రాష్ట్ర కొత్త అధ్యక్షుడ్ని బీజేపీ నియమిస్తుందని ఆయన తెలిపారు. అయితే తదుపరి బీజేపీ చీఫ్ రేస్‌లో తాను లేనని శుక్రవారం స్పష్టం చేశారు. బీజేపీ నేతలు పార్టీ నాయకత్వ పదవికి పోటీపడరని అన్నామలై తెలిపారు. తామంతా కలిసి పార్టీ అధ్యక్షుడ్ని ఎన్నుకుంటామని చెప్పారు. 'తదుపరి రాష్ట్ర అధ్యక్షుడి రేసులో నేను లేను. నేను ఎలాంటి రాజకీయ ఊహాగానాలకు ప్రతిస్పందించను. నేను ఏ రేసులోనూ లేను' అని కోయంబత్తూరులో మీడియాతో అన్నారు. కాగా, తమిళనాడులో పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని అన్నామలై తెలిపారు. పార్టీ ఎదుగుదల కోసం చాలామంది తమ ప్రాణాలను అర్పించారని చెప్పారు.

## హెచ్‌సియు భూములపై ప్రేమ దోమలేదు


## "కల్వకుంట్ల సార్లది డ్రామా ట్రాష్"



2 లో..

"హెచ్ సి యు భూముల వివాదం లో కాంగ్రెస్ పార్టీ మరియు, రేవంత్ రెడ్డి పద్మవ్యూహంలో ఇరుక్కుపోతున్నారు. ప్రకృతి సంపద, పర్యావరణం, బయో డైవర్సిటీ సర్వనాశనం అవుతోంది, విశ్వ విద్యాలయాల భూములపై కన్ను వేయడం సరికాదు అని ప్రొఫెసర్స్, పర్యావరణవేత్తలు, సామాజిక కర్తలు, జర్నలిస్టులు, ఆ విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థులు మాట్లాడడం సభబే అనే విశ్లేషణలు ఉన్నాయి, అదే విదంగా సందిట్లో సడేమియా గాళ్ళు జోరబడితే అంశం పక్క దోవ పడుతుంది, సంసారి పోయి సందులో ఇరికితే తెగ బడ్డామే రచ్చెక్కి రచ్చ చేసినట్లు, బిఆర్ఎస్ పార్టీకి గాని కల్వకుంట్ల ఫ్యామిలీకి గాని ప్రభుత్వ భూముల అమ్మకాలు, అభివృద్ధి గురించి గమాట్లాడితే ప్రజలు వినే పరిస్థితి ఉంటుందా! అసలు వీళ్లకు ఆ నైతిక హక్కు ఉన్నదా! గత బిఆర్ ఎస్ పాలన లో పర్యావరణం, ప్రకృతి పరిరక్షణ చట్టాలకు గౌరవం ఇచ్చారా! అసలు ధరణి పేరున వేల ఎకురాలను ఆస్తులుగా మార్చుకోలేదా! కోకాపేట 450ఎకురాల విలువైన ప్రభుత్వ భూములు అభివృద్ధి పేరున అమ్మారు, దానిప్రక్కనే ఉన్న భూముల్లో రేట్లు పెంచుకున్నది వాస్తవం కాదా! గండి పేట ఒకప్పుడు సెకండ్ కాపిటల్,ఐటీరంగం లో రెండవ స్థానం ఇప్పుడు మూడవ స్థానంకు పడిపోయింది వాస్తవం కాదా! వెరసి అక్కడే కెసిఆర్, కేటీఆర్, కవిత, బంధువుల వందలాది ఫామ్ హౌస్ లు ఎక్కడివి, అనే ప్రశ్నలు తెలంగాణ ప్రజల్లో సర్వత్ర ఆసక్తిని రేపుతున్నాయి..కనుక వీళ్ళ గత పాలన గురించి మాట్లాడుకుంటే భవిష్యత్తు తెలంగాణాలో ప్రతిపక్షం అనే పదానికి శాస్త్రియతతో కూడిన నిర్వచనమైనా భవిష్యత్తు తరాలకు అందించిన వాళ్ళం అవుతాం అనేది మరుబద్దు"

## సాగునీటిపై అధికారులతో హరీష్ రావు సమీక్ష



**సిద్దిపేట,ఏప్రిల్ 4:** ఈసారి యాసంగి పంటకు సాగునీటి ఇబ్బందులు తలెత్తాయని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. అధికారుల సమన్వయంతో తాత్కాలిక కాల్వ ఏర్పాటు చేయడం వల్ల కొంత ఇబ్బందులు తొలిగాయని పేర్కొన్నారు. వచ్చే యాసంగి పంట వరకు శాశ్వతంగా కాలువను ఏర్పాటు- చేయాలని.. అందుకు తగిన ప్రణాళిక చేపట్టాలని సూచించారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో హరీశ్‌రావు శుక్రవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. సిద్దిపేట నియోజకవర్గంలో పలు గ్రామాల్లోని సాగు నీటి సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈసారి 50 వేల ఎకరాలకు సాగునీరు అందించామని పేర్కొన్నారు. ఆయకట్టు పెరిగిన దృష్ట్యా - 7,-8,- 9 కాలువలను త్వరితగతిన పూర్తి చేయాలని, రంగనాయకసాగర్ - మల్లన్న సాగర్‌ను అనుసంధానం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులు, పెండింగ్ కాల్వలను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఇర్కోడ్ లిఫ్ట్ పనులను వేగవంతం చేయాలన్నారు. చందలాపూర్ లిఫ్ట్ పనులు, కస్తూరిపల్లి, గోపులాపూర్ చెక్‌డ్యామ్ పనులు ప్రారంభం చేయాలన్నారు. పెండింగ్ పనులను పూర్తిచేసిన ఘన్‌పూర్ పంప్‌హౌజ్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు.

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

**గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..? : కేటీఆర్**

**హైదరాబాద్,ఏప్రిల్4:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు.

## హెచ్‌సియు భూములపై ప్రేమ దోమలేదు

# “కల్వకుంట్ల సార్లది డ్రామా ట్రాష్”

భూములను చెరబట్టారు, తెలంగాణ ఉద్యమానికి ముందు భీకారులగా ఉన్న మీరు వేలకోట్లు పోగేసు కున్నారు

మీవలననే కదా,ప్రభుత్వభూముల అమ్మకాలపై పాలన ఆధారపడుతోంది

మీరు చేసిన అప్పులకు వేలకోట్లు వడ్డీలతో ప్రభుత్వం తడిసి మోపెడు అవుతోంది

కల్వకుంట్ల ఫ్యామిలీకి హెచ్ సియు భూములపై" మాట్లాడే నైతిక హక్కు ఉన్నదా!

ప్రభుత్వ భూములకు ఎసరు పెట్టిందే కల్వకుంట్ల కుటుంబం

కాళేశ్వరం, మల్లన్న సాగర్, కోకా పేట భూములుచెర బట్టి ఎన్ని కంపెనీలు తెచ్చారు, ఎంత మందికి ఉద్యోగకల్పన జరిగింది

మాజీ మంత్రి జోగిన పెల్లి సంతోష్ రావు పచ్చధనం పేరున ఎన్నివేల కోట్లు డబ్బులు పోగేసు కున్నాడు!

ఇప్పుడు ఎక్కడున్నాడు, అసలు ఆయన ప్రారంభంలో ఉన్న స్థాయి పరిస్థితి ఏమిటీ!


- పర్యావరణం, ప్రకృతి గురించి మాట్లాడే ప్రొఫసర్స్, సామాజిక కార్యకర్తలు, ప్రకృతి, పర్యావరణ ప్రేమికులు సరే... కల్వకుంట్ల ఘరనా చోర కళా కారులెందుకు ఎందుకు?

“హెచ్ సి యు భూముల వివాదం లో కాంగ్రెస్ పార్టీ మరియు, రేవంత్ రెడ్డి పద్మవ్యూహంలో ఇరుక్కుపోతున్నారు. ప్రకృతి సంపద, పర్యావరణం, బయో డైవర్సిటీ సర్వనాశనం అవుతోంది, విశ్వ విద్యాలయాల భూములపై కన్ను వేయడం సరికాదు అని ప్రొఫెసర్స్, పర్యావరణవేత్తలు, సామాజిక కర్తలు, జర్నలిస్టులు, ఆ విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థులు మాట్లాడడం సభబే అనే విశ్లేషణలు ఉన్నాయి, అదే విదంగా సందిట్లో సడేమియా గాళ్ళు జోరబడితే అంశం పక్క దోవ పడుతుంది, సంసారి పోయి సందులో ఇరికితే తెగ బడ్డామే రచ్చెక్కి రచ్చ చేసినట్లు, బిఆర్ఎస్ పార్టీకి గాని కల్వకుంట్ల ఫ్యామిలీకి గాని ప్రభుత్వ భూముల అమ్మకాలు, అభివృద్ధి గురించి గమాట్లాడితే ప్రజలు వినే పరిస్థితి ఉంటుందా! అసలు వీళ్లకు ఆ నైతిక హక్కు ఉన్నదా! గత బిఆర్ ఎస్ పాలన లో పర్యావరణం, ప్రకృతి పరిరక్షణ చట్టాలకు గౌరవం ఇచ్చారా! అసలు ధరణి పేరున వేల ఎకురాలను ఆస్తులుగా మార్చుకోలేదా! కోకాపేట 450ఎకురాల విలువైన ప్రభుత్వ భూములు అభివృద్ధి పేరున అమ్మారు, దానిప్రక్కనే ఉన్న భూముల్లో రేట్లు పెంచుకున్నది వాస్తవం కాదా! గండి పేట ఒకప్పుడు సెకండ్ కాపిటల్,ఐటీరంగం లో రెండవ స్థానం ఇప్పుడు మూడవ స్థానంకు పడిపోయింది వాస్తవం కాదా! వెరసి అక్కడే కెసిఆర్, కేటీఆర్, కవిత, బంధువుల వందలాది ఫామ్ హౌస్ లు ఎక్కడివి, అనే ప్రశ్నలు తెలంగాణ ప్రజల్లో సర్వత్ర ఆసక్తిని రేపుతున్నాయి..కనుక వీళ్ళ గత పాలన గురించి మాట్లాడుకుంటే భవిష్యత్తు తెలంగాణాలో ప్రతిపక్షం అనే పదానికి శాస్త్రియతతో కూడిన నిర్వచనమైనా భవిష్యత్తు తరాలకు అందించిన వాళ్ళం అవుతాం అనేది మరుబద్దు”

**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ మార్చి 4:**

(హెచ్ సి యు)

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పై తెగ ప్రేమ పుట్టుకోస్తున్న కేటీఆ ర్ కు అతని తన యుడు కెసిఆర్ లు వారి తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనకు సంబందించిన ప్రభుత్వభూములు అమ్ముడు, అభివృద్ధి కి సంబందించిన, భూదోపిడీ వికట్టహాసాన్ని, గుర్తుచెయ్యాలనే అభిప్రా యాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. కాళేశ్వరం, మల్లన్న సాగర్, కోకా పేట భూముల వ్యవహారంలో తెలంగాణ సమాజాన్ని ఒంద ఏళ్లకు సరిపడా కోలుకోలేని అప్పుల్లో నెట్టేసి ప్రజా దానాన్ని అక్రమాస్తులుగా పోగేసుకున్నారు, కనీసం ప్రతిపక్షంగా నిలబడే నైతిక హక్కు లేనోళ్ళుగా ప్రచారం ఉన్నప్పటికీ, ముఖాన గంభీరాన్ని పులుముకొని టక్కరి మాటలతో టైం పాస్ చేస్తున్నారని ప్రజల్లో టాక్ నడుస్తోంది, వాళ్ళు కార్పొరేట్ కంపిణీలకు అమ్మిన భూముల్లో ఎంత మందికి ఉపాధికల్పన చేసారో శ్వేతపత్రం ఇవ్వగలరా అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. కోకపేట భూములను డెవలప్ పేరున రాజ్ పుష్ప కంపెనీకి వప్ప జెప్పారు. భూముల్లో పెట్టిన పెట్టు బడులు ప్రజలు కట్టిన డబ్బులతో వ్యాపారం చేసారు కోట్లు కూడ గట్టుకున్నారు,డెవలప్ చెయ్యడానికి వెంకట్ రామిరెడ్డి రిటైర్డ్ ఐఎఎస్ ముందు పెట్టారు, ఆయన అంతులేని అక్రమ డబ్బులు దోచి పెట్టింది, ఆయన తో అవినీతి నిర్వాకం చేపించిన వ్యవహారం తెలంగాణ సమాజం మరిచిందా!తెలంగాణ ఉద్యమానికి ముందు బికరీలకు వందల కోట్లు ఎక్కడివి, ప్రభుత్వభూములు ధరణి పేరున ప్రభుత్వ భూములకు ఎసరు పెట్టిన వాస్తవాలు షికార్లు చేస్తున్నాయి,కోకపేట భూముల్లో సర్కారు స్కూల్స్,, ప్రభుత్వం హాస్పిటల్ లు కట్టారా!లేదు,కోకపేట భూములపక్కన ఉన్న కవిత, కేటీఆర్ కెసిఆర్ ఫామ్ హౌస్లు ఉన్నాయి అక్కడే వాళ్ళు పోగుజేసుకున్న 40వేల ఎకురాల భూమికి





ఇప్పుడు ఎంత వాల్యూ ఉన్నది అనేది తెలంగాణ సమాజానికి తెలువదా!దమల్లన్న సాగర్ కోసం 23వూళ్లను బలవంతంగా పోలీస్ ల తో కొట్టించి కాళీ చెపించారు,అక్కడ డిఫా రెస్టేషన్ తో ఎంత అడవిని నేలమట్టం చేసారు, మల్లన్న సాగర్ విద్వాంసం జరిగిన పర్యావరణం ఎంత! గురివింద తనకింద నలుపు తెలుసుకోకుండ మాట్లాడినట్లు హెచ్ సి యు గురించి, జింకలు, నెమళ్ళు బయోడైవర్సిటీ ఆహాకారాలు అంటూ అంశం దొరికింది కదా!అని జొరబడి మాట్లాడం సరికాదుఅనే విమర్శలు సర్వత్రా వెళ్లు వెత్తుతున్నాయి, మళ్ళీ మేమే వస్తాం, ఆ భూములు కొనొద్దు అని హెచ్చరిక చేసే మాటల వెనుక తెలంగాణా నుండి మెల్లగా రాజకీయ పలాయణం చిత్తగించే ముందు ఆడుతున్న గొప్ప నటన గానే తెలుస్తోంది కనుక కాంగ్రెస్ పార్టీపై ప్రజలు, ప్రజా స్వామిక వాదులు బుద్ధి జీవులు, జెర్నలిస్టులు మాత్రమే ప్రతిపక్షంగా మాట్లాడుతూన్నారు, కల బడుతున్నారు, ఘర్షణ పడుతున్నారు కల్వకుంట్ల ఫ్యామిలీది జొరబడి ఏదో ఒక అంశాన్ని భుజాల మీదకు ఎత్తుకున్నట్లు నటిస్తున్నారు అనే బలమైన విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి

**“కల్వకుంట్ల ఫ్యామిలీవ్యూహం :**

రాష్ట్రం లో శాంతి భద్రత సమస్యలు సృష్టించాలి, పెట్టుబడులు రావొద్దు, పరిశ్రమలు ఏర్పాటు కావొద్దు, ఉద్యోగ ఉపాధి కల్పన జరుగొద్దు, అవకాశాలు రావొద్దు, సి ఎం రేవంత్ రెడ్డి ని ఇరుకాటం లో పడెయ్యాలి, ఎడ్డెమంటే తెడ్డెమ్ అనాలి, కృత్రిమ, పదిగట్టు చిలుక పలుకుల ట్యూషన్ ఉపన్యాసాలతో తెలంగాణా సమాజాన్ని అపహాస్యం చేస్తూ అవహేళన ఒంటి బలుపు మాటలతో బురిడీలకు పరిమితం అయ్యారు. కనుక వీళ్లకు ప్రజలు అవకాశం ఇవ్వొద్దు అనే అభిప్రాయాలు అంతటా ఉన్నాయి”

### సీతారామచంద్రస్వామి పాటల సీడి ని ఆవిష్కరించిన

# జిల్లా కలెక్టర్ జితీష్ వి.పాటిల్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 4**

దేశ విదేశాల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునే భక్త జనానికి వినుల విందైన సంగీతంతో పాటు, మైమరిపించే గానామృతంతో భక్తజనం పులకించడానికి ఎన్నిసార్లు విన్న తనివి తీరని రామాయణ గాధ భద్రాచల సీతారామ చంద్ర స్వామిదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శు క్రవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏ ఆర్ మ్యూజికల్స్ సంస్థ వారు రూపొందించిన రామం భజే ఆడియో పాట సిడిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చరిత్ర ఎన్ని సార్లు చదివినా, పాటలు విన్న తనివి తీరదని, అటువంటి




సీతారామచంద్ర స్వామి కొలుస్తూ ఆయన చరిత్రను పాట రూపంలో రూపొందించి భక్తుల దరికి చేరడంలో కృషిచేసిన ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ సభ్యులకు ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ మ్యూజిక్ అధ్యక్షులు శ్రీరామ్, రమేష్, హరినాథ్, సభ్యులు రచయిత మూర్తి, గాత్రం శ్రీమతి అరుణ రామ్, సంగీతం దేవి ప్రేమ్, వీరభద్రరావు శ్రీమతి లక్ష్మి శివరాంజీ, విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

### కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్

## వనం మోహన్ కుమారుడుకి పరామర్శ



**తొలి సమయం తోరూరు ఏప్రిల్ 4**

ఈరోజు తొర్రురు పట్టణంలోని వనం మోహన్ కుమార్ కి రోడ్డు ప్రమాదంలో గాయపడినందున వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు..ఈ సందర్భంగా వారు బాధితుని కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, త్వరితగతిన ఆరోగ్యంగా కోలుకోవాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. గాయపడిన యువకుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే, వైద్య చికిత్స పట్ల నిర్లక్ష్యం చూపకూడదని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, మండల నాయకులు, పలువురు స్థానిక నాయకులు, వ్యాపారస్తులు, సన్నిహితులు పాల్గొన్నారు..

## పాలకుర్తి కాంగ్రెస్ ఇంచార్జ్ ఝూన్సీ రాజేందర్ రెడ్డిని కలిసిన బలగం సినిమా దర్శకుడు వేణు

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 4**



సినీ దర్శకుడు, బలగం దర్శకుడిగా పేరు తెచ్చుకున్న వేణు ఈరోజు పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఝూన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తిలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది..ఈ సందర్భంగా ఝూన్సీ రాజేందర్ రెడ్డి వేణు ని గౌరవప్రదంగా సన్మానించి, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. బలగం సినిమా ద్వారా గ్రామీణ జీవితాన్ని హృదయానికి హత్తుకునే విధంగా ప్రజలకు చేరువ చేయడంతో పాటు, కుటుంబ సంబంధాలను, విలువలను చక్కగా చిత్రీకరించినందుకు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఝూన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. వేణు మరిన్ని మంచి సినిమాలు నిర్మించి, ప్రేక్షకులను అలరించాలి. భారతీయ సినీ రంగంలో మరింత గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాము అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు, అభిమానులు, సినీ ప్రేమికులు, ఇతర స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. వేణు తమపై చూపిన గౌరవానికి ధన్యవాదాలు తెలిపి, తన భవిష్యత్తు ప్రాజెక్టుల గురించి పంచుకున్నారు. సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం విజయవంతం చేయాలి

**దంతాలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్**

తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 4



ఏఐసీసీ మరియు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ గారి ఆదేశాల మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లికార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతంగా నిర్వహించుటకు గ్రామ పార్టీ అధ్యక్షులు జిల్లా నాయకులు. మండల నాయకులు యూత్ నాయకులు. లు వివిధ అను బంధ సంఘ నాయకులు,కార్యకర్తలు. నాయకులు. విధిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దంతాల పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసి వైస్ చైర్మన్ కోరాడు.

### గత సంప్రదాయాన్ని కొనసాగిస్తూ

## విలేకరుల పాసులు జారీ చేస్తాం

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/భద్రాచలం ఏప్రిల్ 4**

భద్రాచలం జరిగే సీతారాముల కళ్యాణం, పట్టాభి షేకం కు హాజరయ్యే విలేకరులకు జిల్లా యంత్రాంగం పాసులు జారీ చేస్తుందని, దీనిపై ఎటువంటి భయాందోళన చెందాల్సిన పనిలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఎంతోకాలంగా విలేకరులు రాముడి సేవలో ఉంటూ భద్రాద్రి అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారికి గతంలో ఏ విధంగా శ్రీరామనవమి పాసులు జారీ చేశారో అదే విధంగా ఈ ఏడాది కూడా సమాచార శాఖ ద్వారా విలేకరులకు పాసులు పంపిణీ చేస్తారని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు శ్రీరామనవమి ఉత్సవానికి విలేకరులకు పాసులు పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల తెలియజేయడంతో భద్రాచలంలోని విలేకరుల సంఘాలు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్. 04.**



ఈరోజు యెల్లందు SDPO ఆఫీస్ నందు వ్యాపారి సంఘం వారు మరియు కురగాయాల మార్కెట్ వారి సహకారంతో మొత్తం 32 కెమెరాలను జగదాంబ center నుండి చెరువు కట్ట వరకు మరియు రైల్వే ట్రాక్ వరకు ఇన్‌స్టాల్ చేసి వాటినీ గౌరవ SDPO ద్వార ప్రారంభించడం జరిగినది ఇట్టి కార్యక్రమ లో యెల్లందు SDPO యెల్లందు పట్టణ CI,SIలు వ్యాపారుల సంఘం మరియు మార్కెట్ కమిటీ గారు పాల్గోనడం జరిగింది.

### నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డినీ కలిసిన

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### చెన్నూరు భూ నిర్వాసితులకు 25 కోట్ల నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలి వినతి..

**తొలి సమయం కొడకండ్ల ఏప్రిల్ 4**



పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ఈ రోజు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలుసుకున్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు మిగిలిన 25 కోట్ల పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.చెన్నూరు రిజర్వాయర్ నిర్మాణం వల్ల బహుళ గ్రామాలు ప్రభావితమయ్యాయి. భూములు కోల్పోయిన రైతులు, నిర్వాసితులు తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారికి అందాల్సిన పరిహారం ఇప్పటికీ పూర్తి స్థాయిలో అందలేదు. ప్రభుత్వం తక్షణమే మిగిలిన ?25 కోట్లు విడుదల చేయాలని వారు మంత్రి గారిని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూ నిర్వాసితుల సమస్యలను స్పష్టంగా వివరించారు. ప్రభుత్వం నుండి త్వరగా న్యాయం జరగాలని. నిర్వాసితుల కుటుంబాలు నష్టపోకుండా, తగిన పరిహారం అందించాలి. వారు సకాలంలో న్యాయమైన పరిహారం పొందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము అని వారు పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించనున్నట్లు హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా పరిహారం విడుదలకు సంబంధిత అధికారులను ఆదేశిస్తామని తెలిపారు.

## గృహ నిర్మాణ, శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బిల్లుల విడుదల చేయాలి విజ్ఞప్తి

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 4**



పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ఈరోజు తెలంగాణ గౌరవ గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో నిరుపేదలకు కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు సుమారు ?30 లక్షల మేర పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని వారు కోరారు. ఈ బిల్లుల అనుమతి ఆలస్యం కావడంతో కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు మంత్రి కి వివరించారు.అంతేకాకుండా, పాలకుర్తి నియోజకవర్గం అంతటా రూ. 1.30 కోట్ల వరకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, అవి కూడా త్వరగా క్లియర్ చేయాల్సిందిగా మంత్రి గారిని విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులు తమ ఇళ్లను పూర్తి చేసుకుని వేగంగా జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బిల్లుల మంజూరు ఆలస్యమైతే, చెల్లింపులు లేనందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. బిల్లుల విడుదల ప్రక్రియను వేగవంతం చేసి, వెంటనే క్లియర్ చేయడానికి సంబంధిత అధికారులకు సూచనలు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కొడకండ్ల మండల అధ్యక్షులు సురేష్ నాయక్, శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నారు.. ఈ సమస్యల పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని అని కోరారు

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 4**



కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను శుక్రవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుష్ - పుల్ రైలును వరంగల్ నుండి హైదరాబాద్ వరకు నడపాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కోరారు. వరంగల్ నుండి నిత్యం వేలాది మంది ప్రయాణికులు - విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారీ కూలీలు, కార్మికులు వారి ప్రయాణ అవసరాల కోసం రైలు సేవలపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం వరంగల్ నుండి హైదరాబాద్ మార్గంలో నడిచే చాలా ఎక్స్‌ప్రెస్ మరియు ప్యాసింజర్ రైళ్లలో సాధారణ కంపార్ట్‌మెంట్లు కిక్కిరిసి ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలిపారు. చాలా మంది ప్రయాణికులు రిజర్వ్ చేసిన టిక్కెట్లను కొనుగోలు చేయడం లేదా ఆర్టీసీ బస్సులపై ఆధారపడడంతో ముఖ్యంగా బలహీన వర్గాల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. వరంగల్ మరియు హైదరాబాద్ మధ్య పుష్-పుల్ లోకల్ రైలు సర్వీసును తక్షణమే ప్రారంభించడంతో పాటు ప్రయాణికుల సౌకర్యం కొరకు బోగీల సంఖ్యను పెంచాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అభ్యర్థించారు. మరియు కాజీపేట లోకో రన్నింగ్ డిపో ఉద్యోగులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, ప్రస్తుతం కాజీపేటలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

## కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శిని కలసిన వరంగల్ ఎంపీ

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 4**



కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలిసింగ్ ను డిల్లీలోని వారి కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిశారు.ఈ సందర్భంగా ఇటీవలే వరంగల్‌కు %జ+ూా% వెల్‌నెస్ సెంటర్ మంజూరు అయినప్పటికీ వైద్య అధికారులు మరియు పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టకపోవడంతో సేవలు నిలిచిపోయాయని వివరించారు. %జ+ూా% వెల్‌నెస్ సెంటర్‌ను త్వరగా ప్రారంభించేందుకు వైద్య సిబ్బంది నియామకం చేపట్టాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో సుమారు 12,000 మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పదవీ విరమణ పొందిన వారు %జ+ూా% వెల్‌నెస్ సెంటర్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ డా. కడియం కావ్య వివరించారు. వృద్ధ పెన్షనర్‌లకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు మరియు రోజువారీ వైద్య సహాయం వారికి అవసరం ఉందని తెలియజేశారు. ప్రస్తుతం వరంగల్ లో సీజీహెచ్‌ఎస్ కేంద్రం లేకపోవడంతో దాదాపు 350 కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. త్వరితగతిన వరంగల్‌లో %జ+ూా% వెల్‌నెస్ సెంటర్ యొక్క సేవలు అందించేందుకు అవసరమైన వైద్య అధికారులు మరియు పారామెడికల్ సిబ్బంది నియామకం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి రోలిసింగ్ సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 04**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన గుగులోతు వీరన్న, విజయ ల కుమారుడు చి :వినోద్ కుమార్ చి ల సౌ స్వాతి ల వివాహ రిసెప్షన్ లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 15వ తారీకు వరకు బీసీ ఎస్సీ ఎస్టీ యువతీ యువకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినరాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధి పొందుటకు దరఖాస్తులు చేసుకోవాలని, అంతేకాకుండా రెవెన్యూ వ్యవస్థను గ్రామాలలో పటిష్ట పరచడానికి, పారదర్శకమైన పాలన అందించడానికి ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను వ్రాత పరీక్షల ద్వారా శీఘ్రమే నియమించే అవకాశం ఉందని, దీనికి యువకులు సంసిద్ధత కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకాన్ని సద్వినియోగపరచుకోవాలని, ఇంతకంటే అవకాశం మళ్ళీ రాదని, యువతకు ఉద్యోగ అవకాశాలు గాని, పేదలకు సగటు మానవునికి ఆర్థిక అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు వీరన్న విజయ, సాయి, అద్వానీ అనిత, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, పాటిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య, బోడ గణేష్ బోడరాజు, ధరావత్ బీమా, శంకర్ మరియు తదితర బంధువులు యువకులు పాల్గొన్నారు

## మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హాజరైన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 4**

హనుమకొండ జిల్లా పరకాల లోని లలిత కన్వెన్షన్ హాల్ నందు పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.తదుపరి వివిధ కంపెనీలకు సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాంకడే, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, అదనపు కలెక్టర్లు వెంకటరెడ్డి, సంధ్యా రాణి , ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం గ్రామంలో సిసి రోడ్ పనుల ప్రారంభం

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 4**



దంతాలపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో సిసి రోడ్డు పనులు దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ ప్రారంభించాడు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు. లింగారెడ్డి.కొమ్మినేని సతీష్. మండల నాయకులు.మోహన్. వెలిశాల శంకర్. గ్రామ పార్టీ అధ్యక్షులు కోడి స్వామి. మాజీ నల్ల ఆంజనేయులు నరేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను గ్యారంటీగా అమలు చేయాలి

**నేటి నుండి సమస్యల అధ్యయన యాత్ర**

**సంక్షేమ పథకాలు అమలుకై గ్రామ, వార్డు సర్వేలు**

**-సిపిఎం రాష్ట్ర నాయకులు ఏజె రమేష్**


**తొలిసమయం. ఇల్లందు ఏప్రిల్ 04**




కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే ముందు అనేక హామీలను గుప్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించి ప్రజా పాలనలు నిర్వహించడం జరిగింది. ఈ ఆరు గ్యారంటీ లతో పాటు, ఇతర సంక్షేమ పథకాలు, స్థానిక సమస్య లపై సిపిఎం ఆధ్వర్యంలో సమస్య ల అధ్యయన యాత్ర ను నిర్వహిస్తున్నామని దీనిని జయప్రదం చేయాలనీ సిపిఎం రాష్ట్ర నాయకులు ఏజె రమేష్ పిలుపునిచ్చారు. ఇల్లందు లో ఏలూరి భవన్ లో సిపిఎం మండల పార్టీ సభ్యుల మండల స్థాయి వర్క్ షాప్ తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ వర్క్ షాప్ ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ అధ్యయన యాత్ర లు జరుగుతు న్నాయని అందులో భాగంగానే ఇల్లందు మండలం లో ఉన్న వార్డు, గ్రామాల్లో ఈ యాత్ర లు జరుగుతాయని ఈ సందర్భంగా ఇంటింటికి సిపిఎం పార్టీ నాయకులు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై సర్వేలు నిర్వహిస్తామని అన్నారు. గడచిన ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలు తీరుపై సర్వే అనంతరం రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణ ఉంటుందని ప్రజలందరూ దీనిలో భాగస్వాములు కావాలని కోరారు.ఇక కాంగ్రెస్ ప్రభుత్వనికి ఉద్యమ సెగలు తగిలే కాలం అని హెచ్చరించారు. ఈ వర్క్ షాప్ లో జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, సుల్తానా, మాదారపు వెంకటేశ్వర్లు, ఆలేటి సంధ్య,సర్వన్, మరియా,వెంకటమ్మ, సత్యనారాయణ కోరి,వజ్జ సురేష్,వెంకన్న, సుజాత, సంతోష,తదితరులు పాల్గొన్నారు.

## అవుదుర్తి యాదమ్మకి ఘనంగా నివాళ్లు

**తొలిసమయం. ఇల్లందు ఏప్రిల్ 04**



ఈరోజు 21 ఫీట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆవుదుర్తి యాదమ్మ గారి భౌతికాయని పూలమాలతో నివాళులర్పిస్తున్న ఇల్లందు మండలం టి పి టి ఎఫ్ జిల్లా కౌన్సిలర్ సిహెచ్ రమేష్ గారు, జిల్లా కార్యదర్శి జి భాగ్య రావు గారు, జిల్లా కన్వీనర్ జె సరళ గారు,ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి స్వామి గారు, సుభాష్ నగర్ హై స్కూల్ హెచ్‌ఎం ఉమా శంకర్ గారు, ఇల్లందు మండల అధ్యక్షులు బి వెంకట్రా%శీ% ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు గారు, జి దుర్గాప్రసాద్, మాజీ జిల్లా కార్యదర్శి బి బాలు గారు, డి బి కే పూర్ణిమ గారు, బి శివ గారు డిఈశ్వర్, ఎల్ కిషన్, కే లక్ష్మీనారాయణ గారు వి రమేష్, ఇమ్మానియేల్ గారు, బి శివ గారు, డిబికె పూర్ణిమ గారు, టి రాధా గారు, దేవిలాల్ గారు, అరుణ్ కుమార్ గారు, మొదలైన వారు పాల్గొన్నారు.

## 27 ఎలకతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను సక్సెస్ చేయండి

**ఎంపీ మాలోత్ కవిత**

**తొలి సమయం, మహబూబాబాద్ మర్చి 4:**



ఈ నెల 27 హన్మకొండ నియోజకవర్గం ఎలక తుర్తి లో తలపెట్టిన బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు జనాన్ని అశేషంగా తరలించడం కోసం డోర్నకల్ నియోజకవర్గం లో సమన్వయ సమావేశం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ ఎస్ గురించి, దాని అభివృద్ధి గురించి ఏకరువు పెట్టారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ డోర్నకల్ నియోజకవర్గ పార్టీ నాయకులు గుడిపుడి నవీన్ రావు యువ నాయకులు డి ఎస్ రవిచంద్ర నూకల వెంకటేశ్వర రెడ్డి బిక్షం రెడ్డి దేవేందర్ విద్యాసాగర్ వేణు భారాస మండల పార్టీ అధ్యక్షులు ,పార్టీ ప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు కలెక్టర్ సత్య శారద విజ్ఞప్తి**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 4**

తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన సన్నాహక సమావేశం గురువారం వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి పలు కంపెనీల ప్రతినిధులు, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు... డిఆర్డిఓ జిఎం, జడ్పీ సీఈవో, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ రామేశ్వర్, మెప్మా ప్రతినిధులు సుమారు 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలన్నారు. ఏప్రిల్ 10వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని కలెక్టర్ గుర్తు చేశారు.

## తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేక ధన్యవాదాలు

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 4**



వరంగల్ కాశిబుగ్గలోని సీతారామాంజనేయ దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణం ఉత్సవాల గురించి ప్రత్యేకంగా నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర దేవాదా య, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కు ప్రత్యేక ధన్యవాదాలు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాశిబుగ్గలోని శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో, శ్రీరామనవమి సందర్భంగా 6/04/ 2025 ఆదివారం రోజున నిర్వహించే లోక కళ్యాణం కోసం "సీతారాముల కళ్యాణ మహోత్సవం" ఘనంగా నిర్వహించడం కోసం మంత్రివర్యులు కొండా సురేఖ ప్రత్యేకంగా ఆలయం కోసం నిధులను కేటాయించినందుకు స్థానికులు, భక్తులు మంత్రి కు ధన్యవాదాలు తెలుపుతున్నారు.దాదాపు 8 లక్షల 90 వేల రూపాయలతో కళ్యాణ మహోత్సవం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ప్రజలు సీతారామ కళ్యాణంలో పాల్గొనాలని ప్రత్యేక విజ్ఞప్తి.ఆలయ కమిటీ, కొండా దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సోనియతో మంత్రి సురేఖ ఆత్మీయ కలయిక ఆప్యాయత పలకరింపులు

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 4**



దేశ రాజధాని ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ లో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ ని గురువారం మర్యాద పూర్వకంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కలువగా సోనియ స్పందిస్తూ హౌ ఆర్ యు సురేఖ అంటూ ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు సమకాలీన అంశాలపై మంత్రి సురేఖను సోనియమ్మ అడిగి తెలుసుకున్నారు. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సోనియమ్మకు వివరించగా సోనియా గాంధీ కీప్ ఇట్ అప్ సురేఖ అని సోనియ కితాబిచ్చారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 4**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం అవేర్నెస్ విస్తృతంగా నిర్వహించాలని ఎల్ డి ఎం హవేలి రాజును జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యువ వికాసం లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఏమైనా ఉన్నట్లయితే వాటిని పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించాలని, నిజమైన లబ్ధిదారులకు ఏ చిన్న సమస్య రాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వార్షిక రుణ ప్రణాళిక రివ్యూ చేయడం జరిగినది. జిల్లా యొక్క క్రెడిట్ డిపాజిట్ శాతం 140.00% గా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో ప్రాధాన్యత రంగాలకు 4891 కోట్లకు గాను డిసెంబర్ వరకు 4,144 కోట్ల రుణాలు మంజూరు చేసి 84% టార్గెట్ చేయడం జరిగినదని అన్నారు.జిల్లాలో నాన్ పర్ఫామెన్స్ లోన్స్ 414 కోట్లు ఉన్నాయని వాటిని రికవరీ కూడా చేయాలని బ్యాంకర్స్ కు సూచించారు. జిల్లాలో విద్యా రుణాలు 557 విద్యార్థులకు 41 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు.ఈ



సంవత్సరము ముద్ర లోన్ లో భాగంగా 22026 యూనిట్లకు గాను 193 కోట్లు మంజూరు చేయడం జరిగినదని,జిల్లాలో వివిధ రకాల ప్రభుత్వ స్కీం లలో అర్హులైన వారి అందరికీ రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలలో భాగంగా ఇప్పటి వరకు వివిధ గ్రామాల్లో 605 ఫైనాన్షియల్ లిటరసీ క్యాంప్స్ నిర్వహించగా అందులో 31047 ప్రజలు పాల్గొనడం జరిగినదని లీడ్ బ్యాంక్ మేనేజర్ సూచించడమైనది. ఈ కార్యక్రమంలో బ్యాంకర్లతో రాజీవ్ యువ వికాసం స్కీము ను గురించి చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి జెడ్పి సీఈవో రామ్ రెడ్డి డి ఆర్ డి ఓ పి డి కౌసల్య దేవి పిడి హౌసింగ్ గణపతి, ఇది ఎస్సీ కార్పొరేషన్ సురేష్ సంబంధిత బ్యాంకర్స్ వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ధర్నా

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 4**

వరంగల్ ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ నర్సంపేట రోడ్డు గొర్రెకుంట ధర్మారం ఉన్న లారీ యజమానులు అందరూ %ూఔూజ్ఞ ( చీ ఐ =% ) ఫెర్టిలైజర్ సంస్థ ముందు రోడ్డుపై లారీలను ఆపి ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో సుమారు 100 మంది లారీ యజమానులు పాల్గొన్నారు.ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ లో గత తొమ్మిది నెలల నుండి ఎన్నికలు జరగనివ్వకుండా లారీ అసోసిషన్లో అనేక సమస్యలతో సతమతమవుతూ అసోసియేషన్ కు చెందిన 20 మంది లారీ యజమానులు ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామన్న ఉద్దేశంతో ఓరుగల్లు లారీ అసోసియేషన్ లో ఉన్నటువంటి వారికి సంబంధించిన లారీలను తీసుకొని వేరే అసోసియేషన్ పెట్టుకుంటామని లారీలు తీసుకొని గత 30వ తారీకు రోజున వెళ్లి వీరికి గల స్థానికంగా ఉన్న నాయకుల అండదండతో కాంట్రాక్టర్లకు ఫోన్లు చేసి బెదిరించి మా యూనియన్ కు రావలసిన లోడ్లను ఈ 20 మందికి ఇచ్చి ఎక్కువ మోతాదులో దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న లారీ యజమానుల పొట్ట కొట్టి వారికి ఈరోజు వ్యాగిన్ వస్తే లారీ అసోసియేషన్ కు చెప్పవలసిన ఫెర్టిలైజర్ లోడ్లను ఈ 20 మందికి చెప్పి సుమారు 250 లారీలు ఉన్న లారీ యజమానులను నానా ఇబ్బందులు పెడుతుంటే ఈరోజు వారి లారీలు లోడ్లు నింపుకొని వస్తుంటే ఆవేజ్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ నర్సంపేట రోడ్డు గొర్రెకుంట ధర్మారం వద్ద లారీలను ఎక్కడికక్కడే ఆపివేసి ధర్నా చేశారు అంతలోనే



పోలీసులు వచ్చి నచ్చచెప్పి మేము మాట్లాడతాము అని తెలిపారు ఈ ఒక్క పూటకు ఆగండి అని వాళ్ళు మాకు చెప్పారు కావున దీని మీడియా ద్వారా మేము తెలియజేసేది ఏమనగా గత తొమ్మిది నెలల నుండి అధికార నాయకులు మేము వారితో పార్టీలో పని చేయలేదన్న ఉద్దేశంతో మమ్ములను గత తొమ్మిది నెలల నుండి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు కావున పత్రిక ద్వారా దయచేసి మా సమస్యను అర్థం చేసుకొని ఎవరైనా మాకు సహాయం చేస్తారు మా జీవితాలు బాగు చేస్తారని పత్రిక ద్వారా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ మరియు లారీ యజమానులము పాల్గొన్నారు.

## అధ్యయన తరగతులను విజయవంతం చేయాలి. టిపిటిఎఫ్ దంతాలపల్లి మండల శాఖ

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 4**

టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి తాళ్లూరి రవీందర్ బొడ్లాడా ప్రాథమికోన్నత పాఠశాల లో అధ్యయన తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాంకేతిక విజ్ఞానం విపరీతంగా పెరిగిపోయి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి విద్యారంగాన్ని ప్రభావితం చేస్తూ విద్యలో అనైతిక వ్యాపార స్వార్థ విలువలు తీసుకువచ్చాయి. తద్వారా ప్రభుత్వ పాఠశాలలు ఆదరణ కోల్పోతున్నాయి వ్యక్తి వాదాన్ని ప్రేరేపిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్య వ్యవస్థలు అగ్రభాగాన నిలుస్తుంది. ప్రభుత్వ పాఠశాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది ప్రభుత్వ పాఠశాల నిర్వహణ, పరిరక్షణ బాధ్యతలను ప్రభుత్వాలు గాలికి వదిలేసాయి .ప్రభుత్వ తీరు నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరిస్తున్నట్లుగా ఉంది.

విద్యారంగానికి ఎంతో ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వాలు పేద ప్రజల పిల్లల నాణ్యమైన విద్యను అందించడం కోసం వెనుకాడటం లేదని గొప్ప గొప్ప మాటలు చెబుతూ ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించడానికి విద్యారంగం ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఏమాత్రం చొరవ చూపటం లేదు అంటే మాటలు కోటలు దాటుతుంటే ఆచరణ మాత్రం గడప దాటడం లేదు అన్నట్లుగా ఉంది. పాలకుల ,ప్రభుత్వాల తీరును ప్రశ్నించడంలో మేధావి వర్గం మరియు ఉపాధ్యాయులు తగినంత బాధ్యతను తీసుకోవడం లేదు. ప్రభుత్వాల ద్వంద విధానాలను కూడా గుర్తించలేకపోతున్నారు తద్వారా విద్యారంగా ఉద్యమాల నిర్మాణానికి ఇది ప్రధాన ప్రతిబంధకంగా తయారవుతుంది కాబట్టి ఉపాధ్యాయులు నైరాశ్యాన్ని



విడనాడి నిత్య విద్యార్థిగా ఉంటూ కొత్త విషయాలు నేర్చుకోవడానికి కావలసిన అధ్యయనం అలవాటు చేసుకోవాలి నరసింహుల పేట దంతాలపల్లి మండలాల ఆధ్వర్యంలో రేపు 5-4-2025 న జడ్.పి.హెచ్.ఎస్ దంతాలపల్లి పాఠశాలలో నిర్వహించే అధ్యయన తరగతులు అంశం-"సర్వీస్ నిబంధనలు పాఠశాలలో నిర్వహించవలసిన రిజిస్టర్లు మరియు సెలవు కె. వేణుగోపాల్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు అంశం-విద్య "ఉపాధ్యాయుడు మరియు ఉద్యమ కర్తవ్యాలు మైస. శ్రీనివాసులు టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి 2024 డీఎస్సీ నూతన ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకుంటారని ఆశిస్తూ అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరినారు కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి పావని , రుద్రమరాజు . మోతీరాం, రామ్మూర్తి మురళీమోహన్ ,రాంబాబు వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## తుడుందెబ్బ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ఏప్రిల్ 4**

ఆదివాసి హక్కుల పోరాట సమితి ( తుడుం దెబ్బ ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో కరపత్రాల ఆవిష్కరించడం జరిగింది .ఈ యొక్క కరపత్ర ఆవిష్కరణ తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వట్టం కార్తిక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు గారు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 12 ,13 ,14 తేదీలలో తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను కొమరం భీం పోరాట పురిటి గడ్డ అయిన జోడెన్ ఘాట్ లో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క సభలను జిల్లాలోని ఆదివాసీలు విద్యార్థి సంఘం నాయకులు తుడుం దెబ్బ నాయకులు మహిళా నాయకులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ మహాసభల ద్వారా పోరాటాల ఫలితం అలాగే ముందు ముందు చేయాల్సిన కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దారబోయిన రమేష్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి, జిల్లా కార్యదర్శి పాయం నరసింహారావు, కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు పాయం లక్ష్మీనరసు , చుంచుపల్లి మండల అధ్యక్షులు కోరం కృష్ణ కీసర వెంకటేశ్వర్లు ,కొండ్రు రామకృష్ణ ,కొండ్రు రాములు ,దాది చంటి, సున్నం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101